యూజర్ చార్జీల వసూళ్లలో ప్రగతి

- నాలుగు వారాల్లో రూ.50 లక్షల వసూలు
- అదనపు కమిషనర్ వెల్లడి

విశాలాంధ్ర - కాకినాడ : నగరపాలక సంస్థ, సచివాలయ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, వాలంటీర్ల సమిష్టి కృషి వల్ల యూజర్ చార్జీల వసూళ్ళ లో కాకినాడ రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని కార్పొరేషన్ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. వారానికి ఒక్కరోజు స్పెషల్ డ్రైవ్ చేపట్టి గడచిన నాలుగు వారాల్లో రూ 50 లక్షలు వసూలు చేయగలిగామన్నారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలందించే క్రమంలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా 107 హరాపర్ టిప్పర్ వాహనాలను సమకూర్చి, ఇంటింటికి మూడు రకాల డస్ట్ బిన్ లను కూడా అందించమన్నారు. డిమాండ్ రూ 70 లక్షల ఉన్నప్పటికీ వాహనాల నిర్వహణకు ప్రతినెల సుమారు రూ.57 లక్షల ఖర్చు అవుతుందన్నారు. నెలలో అత్యధిక రోజులు యూజర్ చార్జీల వసూళ్ల కోసం పనిచేయడం వల్ల ఇతర సేవలకు అంతరాయం కలుగు తుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని నగరపాలక సంస్థ కమిషనర్ కే.రమేష్ సూచన మేరకు ప్రతి బుధవారం యూజర్ చార్జీలను వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించమన్నారు. వారంలో ఒక్కరోజు మాత్రమే సంబంధిత అధికారులు సిబ్బంది ప్రత్యేక ఫోకస్ పెట్టడం వల్ల మంచి ఫలితం వస్తోందన్నారు. బుధవారం చేసిన స్పెషల్ డ్రైవ్ వల్ల ఒక్కరోజులో రూ.16 లక్షల వసూలు చేయగలిగామన్నారు. రాష్ట్రంలోని మరే ఇతర నగరపాలక సంస్థల్లో లేని విధంగా చేపడుతున్న ఈ స్పెషల్ డ్రైవ్ వల్ల ఇక్కడి వాహనాల నిర్వహణకు అవసరమయ్యే సొమ్ము నాలుగు రోజుల్లో వసూలు చేయగలుగుతున్నామన్నారు. ఈ విధానం వల్ల వారంలో ఒకరోజు యూజర్ చార్జీలకు కేటాయించడం, మిగిలిన రోజుల్లో నిర్దేశించిన సేవలను కొనసాగించేందుకు వీలవుతుందన్నారు. వసూళ్లలో శానిటరీ ఇన్స్పెక్టర్ సత్తెప్ప నాయుడు ఒక్కరోజులో అత్యధికంగా రూ రెండు లక్షలు వసూలు చేశారన్నారు.యూజర్ చార్జీలను సమర్థవంతంగా వసూలు చేయడంలో పర్యవేక్షిస్తున్న ఎమ్ హెచ్ ఓ డాక్టర్ పృథ్వి చరణ్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బందిని ఏడిసి నాగ నరసింహారావు అభినందించారు.

ప్రాథమిక విద్యకు పెద్దపీట

విశాలాంధ్ర - అంబాజీపేట : ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రాథమిక విద్యకు పెద్దపేట వేస్తున్నారని పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మాచ వరం గ్రామ పంచాయతీ పరిధిలోని మెట్లకాలనీలో గురువారం నాడునేడు పథకంలో భాగంగా రూ.18 లక్షలతో నిర్మించతలపెట్టిన అంగన్వాడి భవనానికి భూమి పూజ చేశారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు నేడు పథకంలో కోట్లాది రూపాయలు ప్రాథమిక విద్యకు ఖర్చు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు బూడిద వరలక్ష్మి లక్ష్మీపతి, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగవరపు బేబీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పీవీ రావుకు మంత్రి విశ్వరూప్ నివాళులు

విశాలాంధ్ర - అమలాపురం : మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే. పివి రావు వర్ధంతి సందర్భంగా అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో పివి రావు చిత్రపటానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, డాక్టర్ పినిపే శ్రీకాంత్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు, ఐక్యవేదిక నాయకులు మెండు రమేష్ బాబు, ఉండ్రు బాబ్జి, కాశి రామకృష్ణ, ఉండ్రు వెంకటేష్, సరెళ్ళ రామకృష్ణ, మెండు సురేష్ బాబు, ఉబ్బన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఎక్స్‌పో ఆఫ్ మెజర్‌మెంట్స్

విశాలాంధ్ర - అనపర్తి : గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి వేడుక స్థానిక జిబిఆర్ విద్యా సంస్థల ప్రాంగణంలో గురువారం వినూత్నంగా నిర్వహించారు. సాధారణంగా నిర్వహించే దానికి భిన్నంగా విద్యార్థులకు తూనికలు, కొలతలు, అమ్మకాలు, కొనుగోళ్ళు పై అవగాహన కలిగే విధంగా యూనివర్సల్ ఎక్స్‌పో ఆఫ్ మెజర్మెంట్స్ విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన, సమీకరించిన, కొనుగోలు చేసిన వివిధ రకాల వస్తువులతో ఏర్పాటు చేసిన 200 స్టాల్స్ లో అమ్మకాలు సాగించారు. వేదికపై ప్రపంచంలోని వివిధ దేశాల స్టాండర్డ్ టైమ్స్ తెలియజేసే విధంగా ఏర్పాటు చేసిన గడియారాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలుత శ్రీనివాస రామానుజన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జిబిఆర్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) ఎక్స్‌పోను లాంఛనంగా ప్రారంభించారు. జిబిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ హరిప్రసాద్ పర్యవేక్షణలో సాగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ వి. శేషగిరి, పిజీ కోర్సుల డైరెక్టర్ బి. రత్నారెడ్డి, డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ పాపిరెడ్డి, హరినాదరెడ్డి, పాఠశాలల వివిధ విభాగాల అధిపతులు రామారావు, కామాక్షి, భువనేశ్వరి, శ్రీవెంకటరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోతలు

విశాలాంధ్ర - అంబాజీపేట : డిసెంబర్ 23 శుక్రవారం చెట్లు ఆకులు తొలగించుట , సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ కొరకు మండల పరిధిలోని అంబాజీపేట, మాచవరం, వాకలగరువు, తొండవరం, నందంపూడి, జి అగ్రహారం గ్రామాలకు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం. రవికుమార్, అంబాజీపేట ఏఇ పి.రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.

అబ్బురపరిచేలా గణిత దినోత్సవం

విశాలాంధ్ర - సీతానగరం : అబ్బుర పరిచేలా జ్ఞాననిధి పాఠశాలలో గణిత దినోత్సవం నిర్వహించారు. మండలంలో సీతానగరం గ్రామంలో గల జ్ఞాననిధి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గణిత దినోత్సవం పాఠశాల కరస్పాండెంట్ దాసరి ప్రసన్న లక్ష్మి మంగరాజు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ 130 ఏళ్ల కిందట ఈ ప్రపంచమే ఆశ్చర్యపోయిన గణిత మేధావి ఇండియాలో పుట్టాడని, ఆయన ఆలోచనలు, చేసిన లెక్కలు, వేసిన ఫార్ములాలు అన్నీ అద్భుతమే అన్నారు. గణితశాస్త్రంలో రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వసంతి, ప్రసాద్, కిషోర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయి నుండే సాంకేతిక విద్యకు నాంది

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రాథమిక విద్య నుండే సాంకేతిక విద్యకు నాంది పలికిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రత్తిపాడు శాసనసభ్యుడు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ కొనియాడారు. మండలంలో లింగంపర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్వత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 8వ తరగతి నుండి ట్యాబ్‌లో డిజిటల్ క్లాసులు వినవచ్చు అన్నారు. మండల విద్యాశాఖ అధికారి బి అబ్బాయి మాట్లాడుతూ మండల పరిధిలో 13 పాఠశాలలో 856 ట్యాబ్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా ఇన్చార్జ్ బదిరెడ్డి గోవింద బాబు, నీరుకొండ సత్యనారాయణ, చిక్కాల లక్ష్మణరావు, మూదీ నారాయణస్వామి, అడపా పార్థసారథి, యార్లగడ్డ రాజా చౌదరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

గణిత పితామహునికి ఘన నివాళులు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా స్థానిక శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణిత శాస్త్రంలో పలు అంశాలపై పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టి. దమయంతి మాట్లాడుతూ ప్రపంచ గణిత దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు రామానుజన్ మేధా సంపద గురించి వివరించడం జరిగిందన్నారు. తొలిత రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టి. వీరవేణి, ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్, గణిత శాస్త్రం ఉపాధ్యాయుడు ఎ. చైతన్య తదితరులు ఉన్నారు.

ప్రగతిలో "నేషనల్ మేథమెటిక్స్ డే" వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో 22 డిసెంబరు 2022వ తేదీన శ్రీనివాస రామానుజన్ 135వ జయంతి సందర్భంగా "నేషనల్ మేథమెటిక్స్ డే" వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ, మేథమెటిక్స్ విభాగంలో శ్రీనివాస రామానుజన్ సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థానాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల మేథమెటిక్స్ క్లబ్ వారు విద్యార్థినీ, విద్యార్థులకు వక్తృత్వ పోటీలు ,టాలెంట్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మేనేజ్మెంట్ ఎంవి హరనాథ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డైరెక్టర్ అకడమిక్స్ డా ఎస్ శంభు ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్, మేథమెటిక్స్ క్లబ్ కోఆర్డినేటర్ పి. మధుబాబు, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర - రాజోలు : రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో సీఎం జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. గురువారం రాజోలు మండలం శివకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ నక్కా రామారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌ల విద్యార్థులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో రాజోలు జెడ్పీటీసీ మట్టా శైలజ, మలికిపురం జెడ్పీటీసీ బళ్ళ ప్రసన్న కుమారి రత్నరాజు, ఎంపీడీఓ కుమార్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని అందులో భాగంగానే ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు అభివృద్ధి చెయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం కుతుకులూరు జడ్పీ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సత్తి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్యాబ్‌తో విద్యార్థులు సులభంగా పాఠాలు ఆన్లైన్లో కూడా నేర్చుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థులు ఆర్థిక పరిస్థితుల వల్ల విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వద్దే అద్భుత పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి పడాల శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ పులగం బుల్లి రెడ్డి, సర్పంచ్ గొల్లు హేమ తులసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశరావు సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర - మామిడికుదురు : పాశర్ల పూడి గ్రామానికి చెందిన దివంగత ఎంపీటీసీ ఉప్పే ప్రకాశరావు సేవలు ఎనలేనివి అని నగరం ఎస్ఐ షేక్‌జానీబాషా తెలిపారు. గురువారం ప్రకాశరావు మూడవ వర్ధంతి సందర్భంగా పాశర్ల పూడిలో ఆయన విగ్రహానికి ఎస్ఐ జానీ బాషా పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ, పేద ప్రజల పాలిట ఆరాధ్య దైవంగా ప్రకాశరావు కీర్తిని గడించారని పేర్కొన్నారు. ఎంపీటీసీ సభ్యునిగా, ఎస్సీ సొసైటీ అధ్యక్షులుగా పనిచేసిన కాలంలో విశేష సేవలు అందించారన్నారు. ప్రభుత్వ భవనాలకు, ఆలయాల నిర్మాణాలకు తన సొంత స్థలాలను ఉదారంగా దానం చేసిన ఘనత ప్రకాశరావుకే దక్కిందన్నారు. ఎస్సీ సొసైటీ భూముల పరిరక్షణకు, అర్హులకు వాటిని ఇవ్వాలని పోరాడి విజయం సాధించిన తీరును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మత్స్యకార కుటుంబాలకి నివాస స్థలాలు కేటాయింపులో ప్రకాశరావు సేవలు స్ఫూర్తిదాయకమన్నారు.

డిజిటల్ అక్షరాస్యత రేట్లను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు తెలుపండి

వంగా గీతా విశ్వనాథ్

విశాలాంధ్ర - కాకినాడ : పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్, కాకినాడ వారు పార్లమెంట్ నందు దేశంలోని గ్రామీణ కుటుంబాలలో డిజిటల్ అక్షరాస్యతను మెరుగుపరచడం కోసం ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ (పిఎంజిదిశ) పథకం యొక్క ఫీచర్ల వివరాలు, రాష్ట్రముల వారీగా, స్త్రీ మరియు పురుషులవారీగా పథకం కింద సాధించిన పురోగతి వివరాలు తెలుపమని, దేశంలో డిజిటల్ అక్షరాస్యత రేట్లను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేపడుతున్న ఇతర చర్యల వివరాలు తెలుపమని అడిగిన ప్రశ్నకు ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ ఈ పథకం క్రింద గ్రామీణ పౌరులలో డిజిటల్ అక్షరాస్యత పెంచి, లబ్ధిదారులకు డిజిటల్ పరికరాల పరిచయం చేయడం, డిజిటల్ పరికరాలను నిర్వహించడం, ఇంటర్నెట్‌ను పరిచయం చేయడం మరియు డిజిటల్ నగదు రహిత లావాదేవీలను చేపట్టడానికి ఆర్థిక సాధనాలను ఉపయోగించడం వంటి 5 అంశాలతో కూడిన 20 గంటల శిక్షణను అందిస్తున్నారని తెలిపారు.

ఘనంగా పివి రావు వర్ధంతి

విశాలాంధ్ర - కరప : మాల మహానాడు జాతీయ అధ్యక్షులు కీర్తిశేషులు పివి రావు 17వ వర్ధంతిని కరప పిహెచ్‌సి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు మాతా అప్పారావు బచ్చల అప్పారావు, వజ్రపు కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ పాల్గొని పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రచయిత సవిలే రాజేష్ మాట్లాడుతూ పివిరావు ఆశయ సాధనకు అందరూ కృషిచేయాలన్నారు. పండు అశోక్ మాట్లాడుతూ పివి రావు మాలమహానాడు ఏర్పాటు చేసి మాలలకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాదె వీరరాఘవులు, మారేళ్ళ వెంకటరమణ, సాదే లోహిదాస్, ధనరాజు, జార్జ్, దాలిపర్తి శ్రీనివాస్, మేఘరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలతో తీరానికి ముప్పే

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : తీరాన్ని వెంబడి కార్పొరేట్ సంస్థలు నిర్మిస్తున్న భారీ ఫ్యాక్టరీలు, పరిశ్రమలు ప్రజలకు హాని కలిగించే విషవాయువులను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీల నిర్మాణాలను వెంటనే నిలుపు దల చేయాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కొత్తపల్లి మండలం కోనపాప పేటలో రాష్ట్ర నలుమూలల నుండి మత్స్యకార నాయకులు హాజరయ్యే సభను ఏర్పాటు చేశారు. అనంతరం మత్స్యకార నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇటీవల కాలంలో ప్రకృతిని, మత్స్య సంపదను నాశనం చేసే విధంగా తీరం వెంబడి కంపెనీలు నిర్మించడానికి కార్పొరేట్ సంస్థలు సన్నాహాలు చేస్తున్నాయని ఈ నిర్మాణాలు చేపడితే చుట్టుపక్కల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, పరిశ్రమల నుండి సముద్రంలోకి పైపులైన్ల ద్వారా వదిలిన వ్యర్థలు వల్ల మత్స్య సంపద పూర్తిగా నాశనమవుతుందని అన్నారు. తక్షణమే ప్రజలకు హాని కలిగించే పరిశ్రమలు నిలుపుదల చేయకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమించడం జరుగుతుందని ప్రభుత్వానికి మత్స్య కారనాయకులు హెచ్చరించారు. పరిశ్రమలు నిలుపుదల చేయకపోతే రానున్న రోజుల్లో కమిటీలు ఏర్పాటు చేసి తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని నాయకులు తెలిపారు. పార్టీలకు అతీతంగా తీర ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని నాయకులు ప్రజలకు కోరారు.

విద్యావ్యవస్థలో సమూల మార్పులు

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులు కార్పొరేట్ విద్యా వ్యవస్థలలోని విద్యార్థులతో పోటీ పడేలా తీర్చి దిద్దడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపడుతున్నారని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జరిగిన 8వ తరగతి విద్యార్థులకు టాబ్‌లను ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి (జాతీయ గణిత దినోత్సవం) సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన గణిత శాస్త్ర పరికరాలు, మెళకువల ప్రదర్శనను తిలకించి విద్యార్థులను వారిని గొప్పగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటిసి తోరాటి సీతామహాలక్ష్మి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

513 మందికి ట్యాబుల పంపిణీ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని, మరే ఇతర రాష్ట్రంలోనూ అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, నాడు నేడు, ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లీష మీడియం లాంటి కార్యక్రమాలు అమలు చేయడం లేదని కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. డిజిటల్ విద్య ద్వారా విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలలలో ఎనిమిదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు 16 వేల రూపాయల విలువ చేసే సామ్ సంగ్ ట్యాబుకు మరో 16 వేల రూపాయల విలువజేసే పాఠ్యాంశాలను బైజూస్ యాప్ ద్వారా పొందుపరచి, విద్యార్థులకు అందించడం వల్ల ఎప్పుడు చదువుకోవాలన్నా సులభంగా ఉంటుందని అన్నారు. ఆత్రేయపురం మండలం ర్యాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో మండలంలో 513 మంది విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేయగా, మొత్తం కొత్తపేట నియోజకవర్గంలో 9 కోట్ల విలువైన 2855 ట్యాబులను విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జడ్పీటీసీ బోనం సాయిబాబా, ఎంపీడీఓ నాతి బుజ్జి, వ్యవసాయ కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాస రాజు, అవుట్ సోర్సింగ్ కమిటీ డైరెక్టర్ కప్పల శ్రీధర్, సర్పంచి కొడమంచలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులలో ధాన్యం అన్‌లోడ్ అవ్వటంలేదంటూ రైతుల ఆందోళన

విశాలాంధ్ర - కాజులూరు : రైస్ మిల్లులలో ధాన్యం అన్లోడ్ అవ్వటంలేదంటూ గొల్లపాలెంలో గురువారం రైతులు ఆందోళనలు చేపట్టారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ట్రాక్టర్లపై రైసుమిల్లులకు వెళ్లిన ధాన్యం ఎగుమతి తమకు కిరాయినష్టపోతున్నామని ట్రాక్టరు యజమానులు బస్తాలను తిరిగి తీసుకువచ్చేసారు. దీంతో ఆగ్రహించిన రైతులు కాకినాడ కోటిపల్లి రహదారిలో శలపాక సెంటరు వద్ద ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డంగా ఉంచి ఆందోళనలు చేపట్టారు. గొల్లపాలెం పోలీస్టేషనుకు కూతవేటు దూరంలోనే జరుగుతున్నా పోలీసులు పట్టించుకొనకపోవటంతో రహదారిపై ఇరువైపులా వాహనాలు నిలిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తింది. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి వి అశోక్ సంఘటనా స్థలానికి చేరుకుని రైసుమిల్లర్లు బిజీలు సమర్పించటంలో ఇబ్బందులు తలెత్తటంతో సమస్యలు ఏర్పడ్డాయని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో రైతులు ఆందోళనలు విరమించారు.

ఉచిత మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నడుకుదురు గ్రామంలోనీ వెలమపేట వినాయక గుడి కల్యాణమండపంలో నడుకుదురు గ్రామం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును జనసేన పార్టీ పిఎసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, మండల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పోస్టాఫీసు పథకాలకు సిబ్బందిని భాగస్వామ్యం చేయండి

విశాలాంధ్ర -చింతూరు : గిరిజన ప్రాంతాల్లో జరిగే ప్రత్యేక కార్యక్ర మాల్లో పోస్ట్ ఆఫీస్‌కు సంబంధించిన, అధికారులను సిబ్బందిని భాగ స్వామ్యం చేయాలని సూపరింటెం డెంట్ పి.కోమల్ కుమార్ అన్నారు. చింతూరు పోస్ట్ ఆఫీస్‌ను సందర్శిం చారు. చింతూరులో జరిగే వారాంతపు సంస్థను ఆయన సంతలో పోస్ట్ ఆఫీస్ గురించి పోస్ట్ ఆఫీస్ లో ఉన్న వివిధ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సిబ్బందిని ఈ విస్తృత ప్రచారానికి ఐటీడీఏ తోడ్పడాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతూరు ఐటీడీఏలోనీ నాలుగు మండలాల్లో జరిగే ప్రతి లావాదేవీల్లోనూ,గిరిజన సంబంధించి ఆర్థిక లావాదేవీల్లో, పోస్ట్ ఆఫీసుల్లో గల పొదుపు (సేవింగ్ బ్యాంక్) సుకన్య సమృద్ధి పొదుపు ఖాతాలలో గల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమాల గురించి ప్రత్యేక విస్తృత ప్రచారం జరగాలని కోరారు. ఐటీడీఏలోని ప్రతి కార్యక్రమాలలోనూ చేయాలని రాజమండ్రి పోస్టల్ సూపరెంటెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను కోరారు. ఈ సందర్భంగా కొంతమంది ఖాతాదారులు పోస్ట్ ఆఫీస్ లో ఏటీఎం సెంటర్ ను ప్రారంభించాలని, ఆధార్ సెంటర్ ను ప్రారంభించాలని కోరగా త్వరలోనే ప్రారంభి స్తామని పోస్టల్ సూపరింటెండెంట్ తెలిపారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఎటపాక : మండల పరిధిలోని శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రసిద్ధగణిత శాస్త్ర శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గురువారం పాఠశాల డైరెక్టర్ వెంకట్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే గణిత గుర్తులుగా కూర్చొని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తించ గలిగేలా ఏర్పాటు చేశారు. లాజికల్‌గా సమాధానాలు రాసే విధంగా పిల్లలను తయారు చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు ఆదిత్య పాఠశాల ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ ప్రపంచ జ్ఞానం అంతా గణితం లో నిక్షిప్తమై ఉన్నదని ఎంత నేర్చుకున్న ఇంకా లోటు ఏదైనా ఉందంటే అది గణితం లోనే అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ వెంకట్, ఇన్‌చార్జి ఖాసి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ జీవితం విద్యార్థులకు ఆదర్శం కావాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ పి. పేరయ్య నాయుడు సూచించారు. దేవరపల్లి భాష్యం స్కూల్లో గురువారం గణిత దినోత్సవాన్ని శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటం పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేరయ్య నాయుడు మాట్లాడుతూ గణితంలో వచ్చి న పురోభివృద్ధి ఒక తర జీవన విధానాన్ని నిర్దేశిస్తుందని యన తెలిపారు. అన్ని శాస్త్రాల పురోగతిన గణిత శాస్త్ర ప్రభావితం చేస్తుందని గణితం పట్ల విద్యార్థుల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షబాన, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు

విశాలాంధ్ర - దేవరపల్లి : వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేదని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గౌరీపట్నంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సమస్య అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆండ్రు అనిల్, నాయకులు గన్నిమని హరికృష్ణ, ఉప్పులూరి రాంబాబు, కూచిపూడి చక్రవర్తి, పెన్మత్స సుబ్బరాజు, పాతూరి గిరిధర్ , కొట్టూరు ధ్రువకాంత్, ఆండ్రు సతీష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భూరక్ష పథకం పై అవగాహన

విశాలాంధ్ర - తాళ్ళపూడి : గజ్జరం గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద వైస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్షా పథకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అహ్మద్ రైతుల నుద్దేశించి రైతులు ఎవరైనా డాకుమెంట్స్ లో గాని భూమి మీద గాని ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్, విఆర్ఓ శంకరం, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, తదితర రైతులు పాల్గొన్నారు.

సాదాసీదాగా గ్రామసభ

విశాలాంధ్ర -వి. ఆర్. పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేకపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల అన్నవరం నారాయణపురం గ్రామాలకు, పోలవరం భూసేకరణ కు సంబంధించి గ్రామసభ సర్పంచి పూనెం సరోజినీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హాజరయ్యారు. పోలవరం భూ సేకరణలో భాగంగా అన్నవరం నారాయణపురం గ్రామాలలో ఉన్నటువంటి భూములు అన్నింటిని ఒక యూనిట్‌గా చేసి నష్టపరిహారం ఇప్పించవలసిందిగా గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకురాగా దీనిపై తగు సమాచారం అధికారులు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు నిరాశ చెందినట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభలో తమకు న్యాయం జరగలేదంటూ గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పోలవరం భూసేకరణ విషయంలో లబ్ధిదారులకు నష్ట పరిహారం అందించి తగు న్యాయం చేయవలసినదిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ, రెవిన్యూ సిబ్బంది ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర దినోత్సవం

విశాలాంధ్ర -చింతూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలియజేశారు. తొలుత భారతీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో, విశేషమైన కృషి చేశారన్నారు. వైస్.ప్రిన్సిపాల్ జి. వెంకట్రావు మాట్లాడుతూ గణితం యొక్క నిజ జీవిత ఉపయోగాలు, ప్రస్తుత ఆవశ్యకత గూర్చి తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రఘురామ్ మాట్లాడుతూ అనంత శ్రేణి సంఖ్యా సిద్ధాంతం,విభజన సిద్ధాంతం పై చేసిన కృషి కి రామానుజన్ ప్రసిద్ధి చెందారన్నారు. గణిత శాస్త్రవిభాగాధిపతి కె.శ్రీలక్ష్మి మాట్లాడుతూ రామానుజన్ జీవిత చరిత్ర, ఆయన కనుగొన్న అనేక సిద్ధాంతాలు గురించి వివరించారు. ప్రస్తుత కాలంలో వాటి ఉపయోగాలుతెలియజేశారు. అనంతరం వ్యాస రచనపోటీల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ,బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డా.వై. పద్మ,జి. హారతి,కె.శకుంతల, శ్రీలక్ష్మి,రాజబాబు, శ్రీదేవి, ఆర్.మౌనిక, పి.గౌతమి, ఏడుకొండలు, సాయికుమార్, మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఘనంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - ఏలూరు : దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పుట్టినరోజు వేడుకలు గురువారం ఉదయం ఏలూరులోని దెందులూరు పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు ఉద్యోగులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు సామాజిక మాధ్యమల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేఉదుకు తిరుపతి వెళ్లడంతో ఆయన తండ్రి కొఠారు.రామచంద్రరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కొఠారు రామచంద్రరావు మాట్లాడుతూ దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు.

లిటిల్ బడ్స్‌లో మ్యాథ్స్‌డే వేడుకలు

విశాలాంధ్ర - ఏలూరు : స్థానిక పడమరవీధిలోని లిటిల్‌బడ్స్ స్కూల్ నందు శ్రీనివాసరామానుజన్ జన్మ దినం సందర్భంగా మ్యాథ్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులందరూ వివిధ రకాలైన మ్యాథ్స్ నమూనాలను తయారుచేసి బహుఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్ బాగా ఆకర్షించింది. విద్యార్థులు మ్యాథ్స్‌లో తయారు చేసిన నమూనాలు, చార్టులు ద్వారా మ్యాథ్స్ ప్రాధాన్యతను అందరికీ తెలియజేశారు. మ్యాథ్స్ టీచర్స్ మ్యాథ్స్‌డే యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను డైరెక్టర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ వై.ఆర్.కిషోర్, ఎం. శ్రీనివాస్, జి.సత్యనారాయణ, ఎం.కుమార్, ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఎస్.ఎస్.సి. టెస్ట్ పేపర్స్ పంపిణీ

విశాలాంధ్ర- కాళ్ళ : మండలం లోని జువ్వలపాలెం ఉన్నత పాఠశాల నందు ప్రముఖ దాత గోకరాజు వినోద్ రంగరాజు (వినోదబాబు) పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యూ.టి.ఎఫ్ ఆధ్వర్యంలో తయారుచేసిన టెస్ట్ పేపర్స్ ఉచితంగా అందించారు. యూ.టి.ఎఫ్.మండల అధ్యక్షుడు రాజ కోటేశ్వర స్వామి మాట్లాడుతూ ఈ టెస్ట్ పేపర్లు నిపుణులైన ఉపాధ్యాయులచే రూపొందించబడినవి అని, ఆరు సబ్జెక్టులకు సంబంధించి సబ్జెక్టుకి 4 మోడల్ పేపర్లు చొప్పున 24 మోడల్ పేపర్లు ఉంటాయి అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు త్రినాధులు మాట్లాడుతూ ఈ టెస్ట్ పేపర్స్ చదవడం ద్వారా విద్యార్థులు మంచి మార్కులు పొందుతారు అని చెప్పారు. జిల్లా కౌన్సిలర్ అప్పలనాయుడు మాట్లాడుతూ సహృదయంతో పుస్తకాలు అందించిన వినోద్ బాబుకు అభినందనలు తెలియ చేసారు. విద్యార్థులు రాబోయే పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శర్మ , ప్రసాద్ , రజని , సత్యవతి, మహాలక్ష్మి ,పాల్గొన్నారు.

యూటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - లింగపాలెం : ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ప్రాథమిక పాఠశాలలను కుదిస్తుందని యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహారావు అన్నారు. ఉపాధ్యాయ పోస్టులను తగ్గిస్తుందని, డిఎ బకాయిలు, పీఆర్సీ ఎరియర్స్ ఇవ్వటంలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా లింగపాలెం మండల యూటిఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.లక్ష్మణుడు, ఉపాధ్యక్షులుగా జి.శ్రీనివాసరావు, సజిదా బేగం, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రమేష్, కోశాధికారిగా ఎస్.కె.బాజీ, మహిళా కార్యదర్శిగా జి.వి.రమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - భీమడోలు : భీమడోలు మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఖాళీగా ఉన్న ఐదు గ్రామ వాలంటీర్ల పోస్టుల భర్తీకి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భీమడోలు ఎంపిడీవో రాఘవన్ తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈనెల 27వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. దరఖాస్తుదారు లకు 29వ తేదీన భీమడోలు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. అంబరుపేటలో ఖాళీగా ఉన్న రెండు పోస్టులు, ఆగడాలలంక, పోలసానిపల్లి, సూరప్పగూడెం గ్రామాల్లోని ఒక్కో పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాఘవన్ ఒక ప్రకటనలో తెలిపారు.

హెూప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల క్రిస్మస్

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : సర్వ మానవాళి రక్షణకు యేసు క్రీస్తు ఈ లోకంలో జన్మించారని హెూప్ మినిస్ట్రీస్ డైరెక్టర్ జాషువా గెడ్డం అన్నారు.గురువారం స్థానిక చిట్టూరి గణేశ్వరరావు టౌన్ హాల్ నందు జర్నలిస్టుల ఐక్య క్రిస్మస్ హెూప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా జాషువా గెడ్డం క్రిస్మస్ విశిష్టత ను వివరించారు.అనంతరం విలేకరులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి,క్యాండిల్ సర్వీస్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పంతగాని వెంకన్న, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ,సీనియర్ జర్నలిస్టులు కె.వి.రమణారావు, డి.వి.ఎల్.ఎన్.స్వామి, డి.వి.భాస్కర రావు, కె.వెంకట్, పరసా రాంబాబు, ఎ.రంగా,ఎన్. బాలసుబ్రహ్మణ్యం, ఎల్.నాగకుమార్, చందు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : పెదతాడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ గర్వించదగిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కె. లాల్ ఓటీ మాట్లాడుతూ గణిత శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో భారతీయులు విశేషమైన కృషి చేశారని అన్నారు. వారిలో ఆర్యభట్ట భాస్కరాచార్య, వరాహమిహీరుడు వంటివారు ఉన్నారన్నారు. అదే ప్రాధాన్యతలో భాగంగా ప్రపంచానికి గణిత శాస్త్రాన్ని ఎశ్రీనివాస రామానుజన్ పరిచయం చేశారన్నారు. పేదరికం నుండి గణిత మేధావిగా గుర్తింపు పొందిన రామానుజన్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రతీ విద్యార్థి గణిత శాస్త్రం పై పట్టు సాధించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా చేసుకుని గణిత శాస్త్రంలో నైపుణ్యాభివృద్ధి సాధిస్తే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లో గణిత దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐవిఎస్ సునీత, పి.కాశీ విశ్వనాథ్, ఆర్.వి.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు హైస్కూల్‌లో గణిత దినోత్సవం

విశాలాంధ్ర-ముసునూరు: ప్రతి విద్యార్థి శ్రీనివాస్ రామానుజమ్ వలే గొప్ప శాస్త్రవేత కావాలని ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ అన్నారు .గురువారం మండలంలోని పలు పాఠశాలలో గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులైనా రత్నమాల,నాగేశ్వరరావు,బాబురావులచే విద్యార్థులు గణిత శాస్త్రంతో కూడిన సైన్సు ఫార్కు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.సుకుమార్, అల్లాభిక్షు, రంగారావు, యువరాజు, రత్నమాల, నాగేశ్వరరావు,బాబురావు,శ్రీనివాసరావు ,విద్యార్థులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

విశాలాంధ్ర - దెందులూరు : వినియోగదారుల సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ అవగాహన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏదో ఒక సందర్భంలో వినియోగ దారుడై ఉన్నాడని, ఒక పెన్సిల్ దగ్గర నుండి ఏ వస్తువు కొన్న రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, కొన్నింటిపై కాలాతీతమైన తేదీలు ఉంటాయని వాటిని గమనించి వస్తువులను తీసుకోవాలని, మనం ఖరీదు చేసిన వస్తువులపై ఏ విధమైన నష్టం జరిగిన నష్టపరిహారము కొరకు జిల్లా వినియోగదారుల సంఘాన్ని ఆశ్రయించవచ్చని, వినియోగదారుల సంఘం నందు ఒక కాగితంపై స్పష్టంగా విషయాన్ని తెలియజేసి వారికి అర్జీ పెట్టుకున్న సంబంధిత వ్యక్తులను లేదా సంస్థలను నోటీసు ఇవ్వడం ద్వారా వాళ్ల పిలిపించి తగిన నష్ట పరిహారాన్ని చెల్లించే విధంగా తీర్పు విరవిస్తారని, డబ్బు పెట్టి కొన్న ఏ వస్తువులు పైన అయినా ఏ సర్వీసులపై నైనా ఈ చట్టం వర్తిస్తుందని తెలియజేశారు, ఈ అవకాశాన్ని ప్రతి వ్యక్తి వినియోగించుకోవాలని ఏ విధమైన న్యాయ సహాయం కావలసిన జిల్లా న్యాయ సేవాద సంస్థను కానీ లేదా దగ్గరలోని మండల న్యాయ సేవాధికార సంస్థలు కానీ సంప్రదించ వచ్చని తగిన ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్లు కట్టా సత్యనారాయణ,కూన. కృష్ణా రావు, సి.ఎ.పి.స్,. ఏ. శిరీష,బి. పెదబాబు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : బోడిగూడెం గ్రామ సచివాలయం లో ఏఎన్ఎం గా పనిచేస్తున్న అంకాల గూడెం గ్రామానికి చెందిన దుర్గా ప్రభీవంతి విధులకు హాజరు కావడానికి స్కూటీపై వెళుతున్న సమయంలో అంకాల గూడెం మార్గమధ్యలో పుల్లల లోడుతో వస్తున్న లారీ ఆమెను ఢీ కొనడంతో ఆమె రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. ఆమె రెండు కాళ్లు పోగొట్టుకొని ఇంటి వద్దనే చికిత్స పొందుతూన్న ఆమెను గురువారం ఏపీ యునైటెడ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున యూనియన్ సభ్యులు లక్ష రూపాయలు చెక్కును ఆమెకు అందజేశారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏ .వి .నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా యూనియన్ ఉంటుందని ఆమెకు భరోసా ఇచ్చారు. వెల్ఫేర్ అసోసియేషన్ లో సభ్యులకు ఏ విధమైన ఆపద వచ్చినా యూనియన్ ముందుంటుందని అసోసియేషన్ లో ఉన్న ప్రతి ఒక్కరూ ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందచేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి ప్రభారాణి, జిల్లా అధ్యక్షులు ఆర్ భాగ్యలక్ష్మి, జిల్లా సెక్రటరీ టి శ్రీ లక్ష్మి, ఏ దేవకి, పరమేశ్వరి, జగన్మోహన్రావు, సిహెచ్ సత్యనారాయణ, కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ యూనియన్ నాయకులు డి. దయామని, డి.వేణుగోపాలరావు, శుక్ల బోయిన రాంబాబు, ఆకుల దుర్గారావు పాల్గొన్నారు.

కుంతలగూడెంలో గణిత దినోత్సవం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గణిత శాస్త్రంలో అనేక అద్భుతమైన సిద్ధాంతాలను సృష్టించిన మహెూన్నత వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని ఉపాధ్యాయులు రాయపూడి వెంకట రమణ పేర్కొన్నారు. కొయ్యలగూడెం మండలం కుంతల గూడెం గ్రామంలో ఫ్రీ హై స్కూల్ వద్ద గణిత దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు కె.కనకమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కనకమ్మ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితానికి చేసిన సేవలను బాలబాలికలు ఆదర్శంగా తీసుకోవా లని గణిత మెలకువలను తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం. విజయ్, కె. అమృత, బాల బాలికలు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాబ్ ల పంపిణీ

విశాలాంధ్ర- పోడూరు : మండలంలోని వివిధ గ్రామాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినులకు పోడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గురువారం టాబ్ లను జెడ్ పి టి సి గుంటూరు పెద్దిరాజు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు టాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నాడు నేడు కార్యక్రమం చేపట్టి కోట్లాది రూపాయల వ్యయంతో పాఠశాల భవన నిర్మాణాలు పాఠశాలల ఆధునీకరణ వసతుల కల్పన వంటివి చేపట్టారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి సర్పంచ్ శే ట్టిభత్తుల సువర్ణ రాజు ఎంపీటీసీ పోడూరి సువర్ణ రాజు ఎంపీటీసీ పోడూరి నాగరాజు స్థానిక వైసీపీ నాయకులు పోతుముడి రామచంద్రరావు చేకూరి సూరిబాబు రుద్రరాజు శివాజీ రాజు, పోడూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతే జగన్మోహన్ రెడ్డి లక్ష్యం

విశాలాంధ్ర- ఉండి : మహిళాభ్యున్నతే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. గురువారం ఉండి సచివాలయం రెండవ పరిధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పివిఎల్ నరసింహారాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళాభ్యున్నతే ముఖ్యమంత్రి లక్ష్యమని ప్రతి సంక్షేమ పథకాలను మహిళలకు అనుసంధానం చేసే రూపొందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద సృజనాత్మక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జడ్పిటిసి రణస్థుల కనకదుర్గ మహంకాళి, గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆనాడు ప్రతిపక్ష నేతగా 3645 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని ఆ పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను అధికారం చేపట్టిన తర్వాత నవరత్నాల పేరుతో పారదర్శకంగా పార్టీలకతీతంగా ప్రతి లబ్ధిదారునికి అందజేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కరిమెరక మల్లికార్జునరావు, మండల పార్టీ అధ్యక్షులు పెన్మెత్స అంజనేయరాజు, చెరుకువాడ సర్పంచ్ కొండవీటి సాంబశివరావు, ఎంపీటీసీ గిరదా రమణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు .

గణితశాస్త్ర దినోత్సవం

విశాలాంధ్ర- తణుకు : నేషనల్ మేథమేటిక్స్ డే సందర్భంగా గురువారం స్థానిక యస్. కె. యస్. డి మహిళాకళాశాలలో జాతీయ స్థాయిలో బెస్ట్ స్టూడెంట్ అవార్డు పోటీలను నిర్వహించారు. గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్ర విభాగాలలో పీ. పీ. టి ప్రెజెంటేషన్ ను పరిశీలించి గెలుపొందిన విద్యార్థులకు 1000రూ.. నగదు, షీల్డ్ ను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ చిట్టూరి సత్య ఉషారాణి బహుమతుల ప్రధానం చేశారు.గణితశాస్త్రం విభాగం నందు ఐడియల్ కాలేజ్ కాకినాడ నుండి ఎం. డి మెహబూబ్ ఆలీ, భౌతిక శాస్త్రం విభాగం నందు ఎస్. కె. ఎస్. డి కాలేజ్ తణుకు నుండి ఎ. రోషిణి, రసాయన శాస్త్రం విభాగం నందు ఎస్. కె. ఎస్. డి కాలేజ్ తణుకు నుండి ఎం. పీ. ఎస్. వి లక్ష్మి లు అవార్డులు అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ, పరిపాలనాధికారి డా.. డి. సుబ్బారావు, కన్వీనర్, వైస్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ యు. లక్ష్మిసుందరిబాయ్, కె. పద్మాజారాణి, కె. వి రామకృష్ణ, డా.. ఎం. శ్రీదేవి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు విజేతలను అభినందించారు.

భారీ అన్నదానం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట కోట్లమ్మ చెరువు వద్ద కొత్త పోలీస్ స్టేషన్ పక్కన స్వయంభు శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ నాలుగవ వార్షికోత్సవం గురువారం అత్యంత వైభవంగా ముగిసాయి. ఆలయంలో ఈనెల 20వ తేదీన సాయి నామస్మరణ, 21వ తేదీన సచ్చరిత్ర పారాయణలు నిర్వహించారు. గురువారం బాబా వారికి భక్తిశ్రద్ధలతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పలు రకాల గులాబీ పువ్వులతో బాబా వారికి అలంకారం చేపట్టారు. మధ్యాహ్న హారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలోనూ, రోడ్డుపైన తరలివచ్చిన వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ పూజల్లో పెద్దాపురం పారిశ్రామికవేత్త మట్టే శ్రీనివాస్ విద్యుల్లత దంపతులు పాల్గొని ఆర్థిక సహకారం అందజేశారు. ఈ పూజలో వీరాంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త క్షత్రి సీతారాం సింగ్, సాయిబాబా ఆలయ ధర్మకర్త క్షత్రి రాజా రామ్ సింగ్, వారి కుటుంబ సభ్యులు, దాతలు, ఆలయ అన్నదాన కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించారు.

భట్నవిల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మండలం భట్నవిల్లిలో గురువారం జరిగిన గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమనికి అనూహ్య స్పందన లభించింది. రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్‌తో కలిసి ఇంటింటికి తిరిగి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో యువనేత పినిపే శ్రీకాంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యువకులు శ్రీకాంత్‌తో ఫోటోలు దిగేందుకు పోటీలు పడుతున్నారు. మహిళలు తమ తమ ఇళ్లవద్ద హారతులు ఇచ్చి దీవించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పందిరి శ్రీహరి, మండల పరిషత్ అధ్యక్షరాలు కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు, గ్రామ సర్పంచ్ తిరుకోటి సుజాత, ఐవి గోపాల కృష్ణ, యువ నాయకుడు తిరుకోటి సతీష్ కుమార్, పలువురు ప్రముఖులు మహిళలు పాల్గొన్నారు.

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో మూడు రోజుల వర్క్ షాప్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెం నందు గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, హ్యుమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో "సైన్సు ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్" అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రం యొక్క ఆవశ్యకత, మన దైనందిన జీవితంలో దాని ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల డీన్ డా పి రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి పరిశోధన మరియు ఆవిష్కరణల వెనుకప్రాధమిక విజ్ఞానం ముఖ్య పాత్ర ఉంటుందని తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణా యూనివర్సిటీ రసాయన శాస్త్రం విభాగం ప్రొఫెసర్. ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, గౌరవ సెక్రటరీ "ప్రొఫెసర్ మండవ వెంకట బసవేశ్వర రావు మాట్లాడుతూ, మన భారతదేశం ఎంతో మహెూన్నతమైనది, వైజ్ఞానిక రంగంలో మనం ప్రధములుగా ఉండటానికి కొత్త ఆవిష్కరణలు, పరిశోధనల దిశగా సాగాలి, ఇండియా యువ మానవ వనరులు పుష్కలంగా కలిగి శక్తివంతమైన దేశమని అభిప్రాయపడ్డారు. బేసిక్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ సి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తద్వారా బాహ్య ప్రపంచంలో జరిగే వైజ్ఞానిక మార్పులు, అవకాశాల్ని అందిపుచ్చుకోవడంవంటివి చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర రసాయన శాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం దిన దినాభివృద్ధి చెందు తుందని చింతలపూడి శాసనసభ్యులు వి.ఆర్. ఎలిజా అన్నారు. గురువారం జంగారెడ్డి గూడెం పట్టణంలో పలు వార్డుల్లో రూ. 75 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని అన్నారు. రానున్న కాలంలో పట్టణంలోని మరిన్ని వార్డులలో ప్రజలకు ఉపయోగపడే రోడ్లను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక పదకొండవ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలిజా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పి. భవాని ప్రసాద్ ,వైస్ చైర్మన్లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవి రత్నం , వైసీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, పట్టణ అధ్యక్షుడు పి పి ఎన్.చంద్ర రావు, ఆయా వార్డు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మాకొద్దు బాబోయ్ ముద్దరబోయిన

విశాలాంధ్ర - చాట్రాయి : వద్దు బాబోయ్ ముద్రబోయిన అంటూ తెలుగు తమ్ముళ్లు ఏకోన్ముఖంగా చెప్పిన మాట ఇది. తెలుగుదేశం పార్టీలో గ్రూపు వివరాలు ఉధృతమై పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి నారా లోకేష్ , అచ్చెం నాయుడు, ఫైవ్ మాన్ కమిటీ వరకు వెళ్లి ముద్దరభోయినపై ఏ విధమైన ఫిర్యాదులు చేశారో రాష్ట్ర పార్టీ నుండి పరిశీలకుడుగా వచ్చిన బొడ్డు వేణుగోపాల్ తో కూడా అదే వాదన వినిపించినట్లు విశ్వసీయ వర్గాల కథనం .గురువారం చాట్రాయి వచ్చిన బొడ్డు వేణుగోపాల్ తో కూడా అత్యధిక గ్రామాల నాయకులు గంటల తరబడి ముద్దర బోయిన పనితీరుపై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోనూ సీటు ఇవ్వద్దని వేడుకున్నట్లు తెలుస్తోంది.

క్రోమా ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: క్రిస్మస్ న్యూ ఇయర్ పండుగలు సందర్భంగా క్రోమా ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రారంభించారు. ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, టాటా గ్రూప్‌కు చెందిన క్రోమా ఇప్పుడు అత్యంత ఉత్సాహపూరితమైన ఆఫర్లను గాడ్జెట్స్ అప్లయెన్సస్‌పై అందిస్తుంది. ఈ ఆఫర్లు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, హెూమ్ అప్లయెన్సస్, టీవీలు మరెన్నో వాటిపై లభిస్తాయి. ఈ సేల్ స్టోర్ల తో పాటుగా క్రోమా డాట్ కామ్‌పై అత్యుత్తమ హాలీడే సీజన్‌గా చెప్పబడుతున్న జనవరి 02, 2023 వరకూ లభ్యమవుతాయి. అదనంగా క్రోమా ఇప్పుడు మూడు బ్యాండ్స్‌ను పరిచయం చేసింది. రెడ్ 10 శాతం తగ్గింపు, గ్రీన్ 5 శాతం తగ్గింపు, వైట్ - శాతం రాయితీని స్టోర్ లోపల చేసే కొనుగోళ్లపై లక్కీ డ్రా విజేతలకు లభిస్తాయి. ఈ లక్కీ డ్రా బ్యాండ్స్‌ను రెండు దశలలో స్టోర్‌లో రిడీమ్ చేసుకోవచ్చు. మొదటి దశలో డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 25, రెండవ దశ డిసెంబర్ 31 నుంచి జనవరి 1, 2023 వరకూ ఉంటాయి.

నిరుపేదలకు భూములిచ్చే బాధ్యత ప్రభుత్వానిదే

విశాలాంధ్ర - కిర్లంపూడి : అర్హులైన ప్రతి దళితుడికి భూములు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదేనని, ఆ హక్కు ప్రపంచం గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించిన హక్కు అని దళిత ఐక్య సమాఖ్య జాతీయ అధ్యక్షుడు దొమ్మేటి రాజా సతీష్ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో పేదలు...రాజ్యాంగ హక్కులు...వాటి సంరక్షణపై అంబేద్కర్ ఫీల్డ్ లేబర్ సొసైటీ మాకాం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. దళిత ఐక్య సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది దొమ్మేటి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు రాజా సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యా బాబు అంటే మనకు భూములు ఎవరూ ఇవ్వరని రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన హక్కుతో భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ శివకోటి నాగేశ్వరరావు, దళిత ఐక్య సమాఖ్య జాతీయ ఉప కారదర్శి, సీనియర్ న్యాయవాది డాక్టర్ తొర్లపాటి సీతళ్, ప్రొఫెసర్ బోయిడి సూరిబాబు, సీనియర్ న్యాయవాదులు మురా రాజబాబు, పిల్లి బలరాముడు, సమాఖ్య జాతీయ మహిళా అధ్యక్షురాలు దొమ్మేటి హానీసుప్రీతి, సమాఖ్య ముఖ్య కో ఆర్డినేటర్, ప్రముఖ న్యాయవాది బి రవికుమార్ పలువురు పాల్గొని రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించడమే కాకుండా తమ విలువైన సందేశాన్ని అందించారు.

మహెూన్నత వ్యక్తి రామానుజన్

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గణిత శాస్త్రంలో అనేక అద్భుతమైన సిద్ధాంతాలను సృష్టించిన మహెూన్నత వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని ఉపాధ్యాయులు రాయపూడి వెంకట రమణ పేర్కొన్నారు. కొయ్యల గూడెం మండలం కుంతల గూడెం గ్రామంలో ఫ్రీ హైస్కూల్ వద్ద గణిత దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు కె.కనకమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కనకమ్మ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితానికి చేసిన సేవలను బాలబాలికలు ఆదర్శంగా తీసుకోవాలని గణిత మెళకువలను తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం. విజయ్, కె. అమృత, బాల బాలికలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రతాప్ ఉచిత ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : ఆగిరిపల్లి జిల్లా పరిషత్ హైస్కూలులో నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావు 8 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ ల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ ట్యాబ్‌ల ఉపయోగం గురించి వివరించారు. గత ప్రభుత్వం లో బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు కోసం ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయలేదు, కానీ జగన్ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అమ్మ ఒడి, మధ్యాహ్నం భోజనం పథకం గోరుముద్ద, నాడు నేడు కార్యక్రమంలో స్కూళ్లన్నీ రిపేరు చేయించి వాటికి పెయింట్లు వేయటం, టాయిలెట్ కట్టించడం జరిగిందన్నారు. ఆగిరిపల్లి మండల లో పాఠశాలలన్నింటికీ 450 ట్యాబ్ వచ్చాయని అని విద్యార్థులకు జగన్ మామయ్య ప్రభుత్వంలో మీరు అందరూ బాగా చదువుకుని విద్యార్థులు మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోళ్ళ అనుష, జెడ్పీటీసీ పిన్ని బోయిన వీరబాబు, ఆగిరిపల్లి మండల ఇంచార్జ్ మచ్చ హరిబాబు, అత్తి మురళి, ఆగిరిపల్లి ప్రధాన ఉపాధ్యాయిని పి పుష్పలత ఎంఈఓ రత్న కుమార్,డి వై ఈ ఓ ఎం. సేవియా, విద్యా కమిటీ చైర్మన్ పల్లగని రాంబాబు, చిమట శ్రీనివాసరావు, సుభాని, బుల్లెట్ బాబు సర్పంచులు, ఎంపీటీసీలు, బ్యాంకు ప్రెసిడెంట్లు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పేదవాడి గుండె చప్పుడు వంగవీటి రంగ

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రతి పేదవాడి గుండెచప్పుడు వంగవీటి మోహనరంగ అని ఆయన తనయుడు వంగవీటి రాధాకృష్ణ అన్నారు. మండలంలోని మధ్యాహ్నపువారి గూడెం, రుద్రకోటరాజుగూడెం, గంగినీడు పాలెం, మక్కినవారిగూడెం, అప్పలరాజుగూడెం గ్రామాలలో దాత సాధనాల నరసింహారావు ఆర్థిక సహాయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి రంగ విగ్రహాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాధాకృష్ణ మాట్లాడుతూ రంగ ప్రజల మనిషి అందరి వాడని తెలిపారు. శాసన సభ్యులు గా కొద్ది కాలం పనిచేసిన పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఆయన చనిపోయి 35ఏళ్ళయినా ఆయనపై ప్రజల్లో ఉన్న అభిమానం గొప్పదన్నారు. మీ అభిమానమే నా బలమని విగ్రహాల ఏర్పాటు లో పార్టీలకు అతీతంగా నాయకులు సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ కరాటం రాంబాబు, మాజీ ఎఎంసి చైర్మన్ జట్టి గుర్నాధరావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, పోల్నాటి బాబ్జి, శీలం వెంకటేశ్వరావు, ఎల్లిన వెంకటరత్నం, కాల్నీడి సుబ్బారావు, అడపా నాగరాజు, తోట లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే జగన్ లక్ష్యం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : సంక్షేమ పథకాలు అందించడమే జగన్ ముఖ్య ఉద్దేశమని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. వాకతిప్ప గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఠాపురం శాసన సభ్యులు పెండెం దొరబాబు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో అందజేసిన సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. ప్రతి తలుపూ తడుతు ప్రజలు చెప్పేది సావదానంగా వింటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అర్హత ఉండీ కూడా ఇప్పటికీ సంక్షేమ పథకాలు అందని వారి వివరాలను సేకరించి వెంటనే సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, కారే సుధ శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు రావు చిన్నారావు, సర్పంచి పాలాని దొరబాబు ఎంపీటీసీ దాకే నాగమహేశ్వరీ రాజకుమార్, జడ్పిటిసి గుబ్బల తులసి కుమార్, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, బండి దావీదు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సిలిండర్ అంటుకుని మిడ్ డే మీల్ వర్కర్‌కు గాయాలు

విశాలాంధ్ర - కరప : కరప మండలం ఉప్పలంక ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వర్కర్‌గా పనిచేస్తున్న సత్యవతి అనే మహిళ వంటచేస్తుండగా గ్యాస్ సిలిండర్ మంటలు రేగడంతో స్వల్ప గాయాలయ్యాయని పాఠశాల ఉపాధ్యాయులు జె ఉషశ్రీ, ఎస్ శ్రీనివాస్ మంటలు అదుపు చేయడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. ఆమెను వెంటనే కాకినాడ జనరల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారికి తెలపగా ఎంఈఓ బులి కృష్ణవేణి చికిత్స పొందుతున్న వర్కర్ వద్దకు వెళ్లి ప్రమాదం జరిగిన విషయాలను అడిగి తెలుసుకుని పై అధికారులకు నివేదిక సమర్పిస్తామని ఆమె తెలిపారని ఉపాధ్యాయుల తెలిపారు.